## క్లుప్తంగా

### కరావులీశ్వర ఆలయ నిర్మాణానికి విరాళం


నగదు అందజేస్తున్న చింతా సోముశేఖరరెడ్డి

**గోరంట్ల:** మండలంలోని కరావులపల్లిలో పురాతన కరావులీశ్వర దేవాలయ పునః నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన చింతా సోముశేఖరరెడ్డి తన తండ్రి రామిరెడ్డి జ్ఞాపకార్థం రూ.25,116 విరాళం అందజేశారు. అలాగే నిషా గార్మెంట్స్ జనరల్ మేనేజర్ శివకుమార్ రూ.20 వేలు ప్రకటించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రేపటి రామచంద్రారెడ్డి, చింతా కృష్ణారెడ్డి, గొల్ల శ్రీరాములు, అశ్వర్థరెడ్డి, మేకలరంగప్ప, శ్రీనివాసులు, లోకేష్, పూలరంగప్ప పాల్గొన్నారు.

### ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

**అమరాపురం:** ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రామారావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని హేమావతి, బసవనపల్లి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, అమరాపురం, వలస కెనరా బ్యాంకు, అమరాపురం యూనియన్ బ్యాంకు పరిధిలోని నిరుద్యోగులు రుణాల కోసం ఆన్‌లైన్‌లో ఈ నెల 10లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

### ఆర్థిక సాయం అందజేత


ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

**రొద్దం:** మండలంలోని దొడగట్ట గ్రామానికి చెందిన ప్రమీళమ్మ, అంజినరెడ్డి దంపతురు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతెన్నారు. నిరు పేదలు కావడంతో టింబక్టివ్ కలయక సొసైటీ ప్రతినిధులు సోమవారం రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సీఈఓ లావణ్య, సొసైటీ మేనేజర్లు మహేష్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

### పదో తరగతి విద్యార్థులకు సన్మానం


విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**గోరంట్ల:** స్థానిక బాలికల పాఠశాలలో ప్రముఖ సినీ నిర్మాత, గోరంట్ల వాసి జీఎం సురేష్ ఆర్థిక సహకారంతో గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో మండంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వతరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజినల్ విద్యాశాఖ అధికారి పద్మప్రియ హాజరయ్యారు. ఈ సందర్భంగా గగనేశ్వరీ (590 ), మంజుల (589 ), విష్ణువర్ధన్ (589), హేమంత్‌కుమార్ (589) తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జయచంద్రారెడ్డి, గ్రంథాలయ అధికారి రమేష్‌నాయక్ , గ్రంథాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ


మాట్లాడుతున్న మంత్రి సవిత

**సోమందేపల్లి:** మండలంలోని నడింపల్లిలో జల జీవన మిషన్ పథకం ద్వారా రూ.30 లక్షల నిధులతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి సోమవారం మంత్రి సవిత భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ వెంకటేష్, మాజీ సర్పంచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి పర్యటన**

**రొద్దం:** మండలంలోని ఎం.కొత్తపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ, జౌళి శాఖ మంత్రి సవిత సోమవారం పర్యటించారు. గ్రామస్తులతో పలు సమస్యలపై ఆరాతీశారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున సీఎం సహాయనిధి చెక్కుల అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### జూదరుల అరెస్టు

**అగళి:** మండల పరిధిలోని మధూడి గ్రామం వద్ద పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ వీరేష్ సోమవారం తెలిపారు. వారి నుంచి రూ.1600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# నవధాన్యాల సాగుతో భూసారం

- రసాయన ఎరువులతో తగ్గుతున్న భూసారం
- నేల సంపూర్ణ ఆరోగ్యంతో రెట్టింపు దిగుబడి
- ప్రకృతి వ్యవసాయంతో సమస్యలకు చెక్


చంద్రకచర్ల గ్రామం వద్ద నవధాన్యాల సాగు చేసిన పొలం


సిద్ధం చేసిన నవధాన్యాలు

**గుడిబండ:** ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. భూతాపం తగ్గాలన్నా, భూసారం పెరగాలన్నా రైతులంతా తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేయాలని చెప్తున్నారు. రసాయన ఎరువులతో భూసారం తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో ఆ భూములను మళ్లీ సారవంతంగా చేయాలంటే రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలని అధికారులు చెప్తున్నారు. మడకశిర నియోజకవర్గంలో గతేడాది 750 ఎకరాల్లో ప్రకతి వ్యవసాయం సాగు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 850 ఎకరాల్లో సాగు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. భూసారం తగ్గిన పొలాల్లోనే కాకుండా చౌడు భూములు సైతం మళ్లీ సారవంతం కావాలంటే రైతులు ఖరీఫ్ సీజన్‌కు ముందే నవధాన్యాల సాగు చేయాలి. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుమారు 12 కిలోల బరువున్న నవధాన్యాల విత్తనాల కిట్లను రూ.1,100 ధరతో అందిస్తున్నారు. ఈ కిట్‌లో 25 రకాల విత్తనాలు ఉంటాయి. ఇలా మిశ్రమ విత్తనాల సాగుతో భూమిలో జీవ వైవిధ్యం పెరిగి భూమి సారవంతమవుతోంది.

**ప్రయోజనాలు ఇవే..**

- పొలంలో నవధాన్యాల సాగుతో భూసారం పెరుగుతుంది.
- మొక్కలకు నత్రజని, సూపర్ ఫాస్పేట్ అదనంగా అందుతుంది.
- జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం తదితర సూక్ష్మజీవులు పంటకు అందుతాయి.
- నేలలో కరగని మూలకాలను పంటకు అనుకూలంగా మారుస్తాయి.
- నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. వానపాముల ఉత్పత్తికి దోహదపడుతుంది.
- నేల భౌతిక స్థితి మెరుగుపడి, భూమి సారవంతంగా మారుతుంది.
- నేలలో సేంద్రీయ పదార్థాలు వేయడంతో సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయి.
- నేలలో సారం పెరగడమే కాక నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకుని ఉత్పాదక సామర్థ్యం పెరుగుతుంది.
- భాస్వరం, గంధకం వంటి పోషకాల లభ్యత గణనీయంగా పెరుగుతోంది.
- నాణ్యమైన గింజలు ఉత్పత్తి అవుతాయి. దిగుబడి రెట్టింపు అవుతుంది.

**సాగు చేసే విధానం ఇలా..**

వేసవిలో దుక్కి దున్ని తొలకరి వర్షాలు పడగానే పొలాల్లో చల్లుకోవాలి. నవధాన్యాలు వేసిన 45 రోజుల వ్యవధిలోనే పూత దశలో దమ్ము చేయాలి. పశువుల మేతకు ప్రయోజనం. నీటి వసతి కలిగిన ప్రాంతాల్లో వేసవిలో సాగు చేయడం లాభదాయకం. రైతులు నవ ధాన్యాలను చల్లుకుని దున్నుకోవచ్చు.

### అధిక ప్రయోజనం



ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు ఆసక్తి చూపుతున్నారు. గత ఖరీఫ్‌లో మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో దాదాపు 750 ఎకరాల్లో నవధాన్యాల పంటను రైతులు సాగు చేశారు. నవధాన్యాల సాగు వల్ల రైతులు అధికంగా ప్రయోజనం పొందుతున్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా రైతుల్లో చైతన్యం తీసుకువస్తున్నాం. ఈ నవధాన్యాల కిట్లు ద్వారా 55 రకాల పోషకాలు అందుతాయి.

– రమేష్, ఏరియా మాస్టర్ ట్రైనర్

### ఆసక్తి పెరిగింది



ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఏటా ఈ వ్యవసాయం చేసే రైతుల సంఖ్య పెరుగుతోంది, ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాల సాగు ఎంతో మేలు. ఇది భూసారం పెరుగుతుంది. రసాయన ఎరువుల ద్వారా రానూ రానూ భూసారం తగ్గుతుంది. ఈ ఖరీఫ్‌లో రైతులు రసాయన ఎరువులు తగ్గించాలి.

– వీరనరేష్, గుడిబండ మండల వ్యవసాయ అధికారి

# జగనన్నతోనే సంక్షేమ పాలన


సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్

**పరిగి:** కలమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీచరణ్ అన్నారు. జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవాడికీ, యువతకు, మహిళలకు, విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. మండలంలోని మోదా పంచాయతీ గొరవనహళ్లిలో సోమవారం కాఫీ విత్ వైఎస్సార్‌సీపీ లీడర్స్ అండ్ గుడ్ మార్నింగ్ గొరవనహళ్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఆమెకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సంజీవరాయప్ప, ఎంపీటీసీ హనుమంతు, శ్రీరాముప్ప, నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి స్థానికులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వమేర్పడి ఏడాది కాలం గడిచినా నేటికీ నయా పైసా సహాయం పొందలేదని గొరవనహళ్లి గ్రామ మహిళలు, విద్యార్థులు, రైతులు వాపోయారు. జిల్లా మంత్రిగా ఉన్న సవితకు బీసీలపై ఏమాత్రం అభిమానం లేదని మంత్రిగా ఆమె జిల్లా ప్రజలకే కాకుండా రాష్ట బీసీలను మోసం చేశారన్నారు. మంత్రి సవిత ఆదేశాలతో గొరవనహళ్లికి చెందిన శ్రీరామప్పకు చెందిన మినరల్ వాటర్‌ను అమ్ముకోకుండా చేసి, కూటమి నాయకులకు చెందిన వాటర్ ట్యాంకుల్లో మాత్రమే నీటిని జనం కొనాలని నాయకులకు వంత పాడుతూ అధికారుల పనితీరు సరైంది కాదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ నేతలు రాష్ట ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహమూర్తి, స్థానిక నాయకులు సంజీవరాయప్ప, ఎంపీటీసీలు హనుమంతు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో ఏపీటీఎఫ్ ధర్నా


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

**మడకశిర:** పాఠశాలలు పునర్వ్యవస్థీకరణపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ నాయకులు సోమవారం ధర్నా చేశారు. కార్యక్రమంలో రాష్ట కౌన్సిలర్ రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు యంజారప్ప, ప్రధాన కార్యదర్శి జయరామరెడ్డి, జిల్లా కౌన్సిలర్లు రాఘవేంద్రరావు, శ్రీనివాసరెడ్డి, బాలరాజు, శ్రీనివాసులు, సిద్ధార్థ, నవీన్‌కుమార్, నగేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కరుణాకర్‌కు అందించారు.

**హిందూపురం:** విద్యా రంగాన్ని ప్రభుత్వం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసిందని ఏపీటీఎఫ్ జోనల్ కార్యదర్శి అంజనమూర్తి అన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట కమిటీ పిలుపు మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించాలన్నారు. పాఠశాల పూర్వపు స్వరూపాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రవి శేఖర్, ఏపీటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ నారాయణ స్వామి, హిందూపురం, పరిగి, లేపాక్షి మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కృష్ణ నాయక్, రామలింగ, ఫణికుమార్, సీనియర్ నాయకులు ప్రభాకర్, ఇస్మాయిల్, రమేష్, వెంకట రామణప్ప, ముద్దనాగప్ప, ఆదినారాయణ, ఉపాధ్యాయులు మహేష్, మోహన్ కుమార్, ఆంజనేయులు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి


మాట్లాడుతున్న కార్మిక శాఖ అధికారులు శేఖర్ బాబు, రమణారెడ్డి

**హిందూపురం:** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సహకరించాలని స్థానిక కార్మిక శాఖ అధికారులు శేఖర్ బాబు, రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం లోక్ అదాలత్ ఆధ్వర్యంలో మార్గదర్శి విద్యానికేతన్‌లో జరుగుతున్న ఉచిత వేసవి బడిలో కార్మిక దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లలు పనిచేయడం ద్వారా విద్య, ఆరోగ్యం, భద్రతకు ముప్పు వాటిల్లుతుందన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నో పథకాలను కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికావృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉచిత వేసవి బడుల నిర్వాహకులు మాళప్ప, సాయికళ, పారా లీగల్ వాలంటీర్లు గోపాలకష్ణ, శశి కుమార్, చంద్ర కాంత్, డ్రాయింగ్ మాస్టర్ శ్రీశైలం, ఉపాధ్యాయులు కుమారి, మమత, శిరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ, మంత్రి సత్యప్రసాద్, తదితరులు

**చిలమత్తూరు:** టేకులోడు క్రాస్‌లోని మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో రూ.85 లక్షలతో డైనింగ్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బాలకృష్ణ సోమవారం భూమిపూజ చేశారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో ఈ హాల్ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభారాణి, ఆర్టీటీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

**సువర్ణ వాసవీమాతకు పూజలు**

**హిందూపురం:** వాసవి జయంతి వేడుకల్లో భాగంగా కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఎమ్మెల్యే బాలకృష్ణ, వసుంధర దేవి దంపతులు పూజలు చేయించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాము, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి రవీంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కరిస్తాం


మాట్లాడుతున్న ఎంపీడీఓ రమణమూర్తి

**చిలమత్తూరు:** ఎస్.ముద్దిరెడ్డిపల్లిలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీఓ రమణమూర్తి హామీ ఇచ్చారు. ఆదివారం 'బాలయ్యా.. ప్రజల ఆక్రందనలు వినవయ్యా' శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైంది. సోమవారం ఎంపీడీఓ గ్రామంలో పర్యటించి నీటి సమస్యను తెలుసుకున్నారు. నూతన మోటారు ఏర్పాటు చేసి సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కార్యదర్శి రామ్లా నాయక్‌ను ఆదేశించారు. అంతకుముందు మహిళలు ఖాళీ బిందెలతో వచ్చి తాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఈ సమస్య లేదని.. ఇప్పుడు పట్టించుకునేవారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ప్రభుదాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాలో 30 మందికి ఉద్యోగాలు


నియామక పత్రాలను చూపుతున్న యువతులు

**హిందూపురం టౌన్:** పట్టణంలోని ఎస్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాలో 36 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ ప్రగతి, ఎల్‌యంఎస్ కార్పొరేట్ సర్వీసు ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన హెచ్ఆర్ మేనేజర్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేషులు, ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ శ్రీలక్ష్మీ, జేకేసీ కోఆర్డినేటర్ రవి నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**ఉచిత విద్యకు 40 మంది ఎంపిక**

**హిందూపురం టౌన్:** పట్టణంలోని చిన్మయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన 40 మంది విద్యార్థులు ఇంటర్ మీడియట్ ఉచిత విద్యకు ఎంపికైనట్లు ట్రస్ట్ అధ్యక్షుడు వెంకట్ తెలిపారు. సోమవారం సువర్ణభారతి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కే.అమృత, బి.మానస, ఆర్.ధనుశ్రీకి కళాశాల చైర్మన్ నీలకంఠరెడ్డి, కార్యదర్శి అనిల్‌కుమార్, ట్రస్ట్ అధ్యక్షుడు వెంకట్ నగదు బహుమతులు, మెమొంటోలు ప్రదానం చేశారు. ఎంపికైన 40 మంది విద్యార్థులకు సువర్ణభారతి కళాశాలలో ఉచిత విద్య అందిస్తామని పేర్కొన్నారు.

**'తహసీల్దార్‌ను నియమించాలి'**

**పెనుకొండ రూరల్:** సోమందేపల్లి మండలానికి తహసీల్దార్‌ను నియమించాలని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్య పరిష్కార వేదికలో ఏఓ గిరిధర్ నాయక్‌కు సీపీఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఏడాది కాలం పాటు రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించక పోవడంతో ప్రజలు, విద్యార్థులు, రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నాయకులు బాలస్వామి, రమేష్, రాజగోపాల్, నారాయణస్వామి, శ్రీకాంత్ , గంగ రాజుతదితరులు పాల్గొన్నారు.

**దరఖాస్తు చేసుకోండి**

**పావగడ:** పట్టణంలోని కేజీబీవీలో ఆరోతరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని బీఈఓ ఇంద్రాణమ్మ ,పాఠశాల హెచ్ఎం సావిత్రమ్మ సోమవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ నెల 25 సాయంత్రం 5 గంటల్లోపు ఆన్‌లైన్‌లోగానీ లేదా పాఠశాలకు వచ్చి దరఖాస్తులు అందజేయాలని తెలియజేశారు.

**'రియల్ ఎస్టేట్ వ్యాపారి నుంచి భూములను కాపాడండి'**

**రొద్దం:** మండలంలోని ఆర్ఎల్ కొత్తూరు గ్రామానికి చెందిన వడ్డెర్లు, కురుబలు, ఎస్సీలకు సంబంధించిన భూములను ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి స్వాహా చేశారని, వాటిని కాపాడాలని వడ్డెర్ల సంఘం నాయకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వాహా చేసిన భూములను పరిశీలించామన్నారు. అధికారులు స్పందించి వడ్డెర్లు, కురుబలు, ఎస్సీల భూమును కాపాడి వారికి న్యాయం చేయాలని జిల్లా వడ్డెర్ల సంఘం నాయకులు వేముల గోవిందరాజులు, శ్రీనివాసులు, కొండపల్లి శ్రీరాములు, నాగప్ప, చంద్ర, పల్లవరాజు డిమాండ్ చేశారు.

**పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం**

**పెనుకొండ:** పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని రాష్ట బీసీ సంక్షేమ, చేనేత జౌళీ శాఖామాత్యులు సవిత అన్నారు. పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సోమవారం మంత్రి పౌష్టికాహారం పక్షోత్సవాల అవగాహనా సదస్సులో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వడానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ శాంత లక్ష్మి, కమిషనర్ సతీష్‌కుమార్, తహసీల్దార్ శ్రీధర్, సీఐ రాఘవన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలి**

**మడకశిర:** సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎంయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు స్థానిక తహసీల్దార్ కరుణాకర్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. సమస్యలపై అనేక సార్లు వివిధ రకాలుగా నిరసనలు తెలిపామని.. అయినా ప్రభుత్వం ఇంత వరకూ పరిష్కరించలేదని అన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్ఎంయూ నాయకులు రామకృష్ణ, జయసింహ, పురుషోత్తం, ముద్దప్ప, నరసప్ప, మల్లికార్జున, శ్రీరాములు, సోమశేఖర్, పాపన్న, నారాయణ, ప్రణీత్ ఉన్నారు.

**పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోండి**


మాట్లాడుతున్న సుదేశ్ కుమార్

**పావగడ:** పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే దిశగా అడుగులు వేయాలని స్థానిక నూతన మున్సిపల్ అధ్యక్షుడు జీ సుదేశ్ కుమార్ సిబ్బందికి సూచించారు. ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో మాట్లాడారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలన్నారు.



**ఉష్ణోగ్రత సమాచారం**

| | |
|---|---|
| హిందూపురం | 38.0 |
| పెనుకొండ | 42.0 |
| మడకశిర | 38.0 |

### పార్టీ బలోపేతానికి కృషి


ఉషశ్రీచరణ్‌ను సత్కరిస్తున్న మండల నూతన కమిటీ సభ్యులు

**పరిగి:** పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని పరిగి మండల నూతన కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం మండలానికి చెందిన పలువురు నూతన కమిటీ సభ్యులు ఉషశ్రీచరణ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తికి పదవులు వస్తాయన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహమూర్తి, నూతన కమిటీ సభ్యులు సింగారెడ్డి, కురుబ బాలాజీ, రామచంద్ర, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### సాహితీ శిఖరం 'కవికాకి'


గగన్‌మహల్‌ను సందర్శించిన కవులు

**పెనుకొండ:** సాహితీ శిఖరం కవికాకి కోగిర జైసీతారాం అని పలువురు కవులు అన్నారు. పట్టణంలోని పలు చారిత్రక కట్టడాలను సాహితీ యాత్రలో భాగంగా పలువురు కవులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కవులు కోగిర జయచంద్ర, జాబిలి చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గగన్‌మహల్ తదితర కట్టడాలను పరిశీలించిన కవులు కాకి గురించి ఎంతో చక్కని పాటలు పాడాలు. ఎన్వీ రఘువీర్ ప్రతాప్, కృష్ణకౌండిన్య, దాసోజు శ్రీనివాసులు దాసోజు శ్రవన్‌కుమార్, దాసోజు జ్ఞానేశ్వర్, రవికుమార్, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

### అమృత మహోత్సవానికి తరలిరండి


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**పావగడ:** ఈ నెల 13న తుమకూరు జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అమృత మహోత్సవానికి బీసీలు తరలిరావాలని వెనుకబడిన వర్గాల సంఘం జిల్లా అధ్యక్షుడు దనియకుమార్ తెలిపారు. సోమవారం స్థానిక అతిథి గృహంలో అభినవ దేవరాజ్ అరస్‌గా పేరు పొందిన సహకార రత్న రాష్ట సహకార శాఖ మంత్రి కేఎన్ రాజణ్ణ 75వ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన బీసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక యాదవ సంఘం నాయకుడు ఎస్ మైలారరెడ్డి, నామిని కౌన్సిలర్ గంగాధర్, మల్సంద్ర శివణ్ణ, రాజేశ్ దొడ్డమనె తదితర బీసీ వర్గాల నాయకులు పాల్గొన్నారు. అమృత మహోత్సవ కరపత్రాలను విడుదల చేశారు.

### విద్యతోనే బంగారు భవిష్యత్


విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**పావగడ:** విద్యతోనే బంగారు భవిష్యత్‌సాధ్యమని స్థానిక ఇంగ్లిష్ మీడియం పాఠశాలల యూనియన్ అధ్యక్షుడు శ్యానా ప్రసన్నమూర్తి తెలిపారు. స్థానిక గురుకుల పాఠశాలలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాలూకా వ్యాప్తంగా ఈ సారి పది పరీక్షల్లో 80 శాతం ఫలితాలు ప్రైవేట్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలు సాధించడం గర్వకారణమన్నారు. పదో తరగతి టాపర్లు జాకియా తస్కీన్, గీతా లక్ష్మి, యతీశ్‌ను సన్మానించారు. పాఠశాలల్లో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన పదో తరగతి విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ పదాధికారులు గురుకుల ఎన్వీ నాగభూషణ, సహన శ్రీనివాస్, డా మునిస్వామి, జీ అనిల్ కుమార్, వెంకట్రామయ్య, అంజిన శెట్టి తదితర విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడు స్థానిక మున్సిపల్ నూతన అధ్యక్షుడు జీ సుదేశ్ కుమార్‌ను సన్మానించారు.

### వైభవంగా గుట్టే లక్ష్మీదేవి జలధి



**రొళ్ల:** పిల్లిగుండ్ల గ్రామ సమీపంలో వెలసిన గుట్టే లక్ష్మీదేవి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వైభవంగా అమ్మవారి జలధి ఉత్సవం వైభవంగా జరిగింది. తొలుత లక్ష్మీదేవి మూల విగ్రహానికి అభిషేకం, అంకురార్పణ, కుంకుమార్చన, ఆరాధన తదితర పూజలు చేశారు. అనంతరం భక్తులు కానుక రూపంలో తీసుకొచ్చిన పట్టు వస్త్రాలు, వడి బియ్యం కట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి విగ్రహాన్ని వెండి, బంగారు ఆభరణాలతో పాటు పూలతో అలంకరణ చేసి మహా మంగళారతి చేశారు. అనంతరం అన్నదానం చేశారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి, కన్వీనర్ దాసిరెడ్డి తదితరులు హాజరయ్యారు.